'ప్రజాపాలన' దరఖాస్తులు ఉచితంగా అందజేయాలి

సన్నాహక సమావేశాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు

అశ్వారావుపేట: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

ఇల్లెందు: మాట్లాడుతున్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

అశ్వారావుపేట, డిసెంబర్ 27: ప్రజాపాలన గ్రామ/వార్డు సభలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు కోరారు. దరఖాస్తులను ప్రభుత్వమే ప్రజలకు ఉచితంగా ఇస్తుందని చెప్పారు. పథకాలు మంజూరు చేయిస్తామని ఎవరైనా చెప్పినా, ప్రలోభపెట్టినా నమ్మవద్దని ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజాపాలన సభల నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులతో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజలకు అందుబాటులో ఉండి, దరఖాస్తులు తీసుకోవాలని చెప్పారు. దరఖాస్తుకు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ నకళ్లను జత చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఐదు సంక్షేమ పథకాలతోపాటు స్థానిక సమస్యలపై కూడా వినతులు తీసుకోవచ్చని అన్నారు. దరఖాస్తులను ఎవరైనా విక్రయిస్తే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను పూర్తి చేయలేని వారికి అంగన్‌వాడీ/సెర్ప్ సిబ్బంది సహకరించాలన్నారు. గ్రామ/వార్డు సభల్లో ప్రజల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు ఉండాలన్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్లు ఉండాలని చెప్పారు. గ్రామ/వార్డు సభకు రాలేని వారు ఆ తర్వాత కూడా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని చెప్పారు. దరఖాస్తులను తిరస్కరించే అధికారం కార్యదర్శులుగానీ, సర్పంచులకుగానీ లేదని స్పష్టం చేశారు. తీసుకున్న ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎంపీపీ జల్లి పల్లి శ్రీరామ్మూర్తి, అశ్వారావుపేట సొసైటీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో జి.శ్రీనివాసరావు, ఎస్సై శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందాలి

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా పాలన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని పాల్వంచ, కొత్తగూడెంలో గురువారం నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పథకాల కోసం అందరి వద్ద దరఖాస్తులు స్వీకరించాలన్నారు. అన్ని పథకాలకు ఒకే దరఖాస్తు సరిపోతుందనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఇప్పటికే చాలా మందికి గ్రామసభల గురించి తెలియదని, గ్రామస్థాయిలో దరఖాస్తు విధానం గురించి విస్తృతంగా తెలియజేయాలన్నారు. అధికారులు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని దరఖాస్తులు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్డీవో శిరీష, డీఎస్పీ రెహమాన్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యం కలగొద్దు : ఎమ్మెల్యే కనకయ్య

ఇల్లెందు, డిసెంబర్ 27: ప్రజాపాలన సభల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశించారు. అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణపై అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సభలకు వచ్చే ప్రజలకు మంచినీళ్లు ఏర్పాటు చేయాలని, టెంట్లు వేయించాలని అన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. అభయ హస్తం పథకాలతోపాటు ఇతరత్రా సమస్యలపై ప్రజలు ఇచ్చే దరఖాస్తులను కూడా స్వీకరించాలని చెప్పారు. దరఖాస్తుల స్వీకరణలో స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. దరఖాస్తుల పంపిణీ, స్వీకరణ వరకు అన్నీ అధికారులే చూసుకోవాలని కోరారు. పథకాలు అందిస్తామంటూ వచ్చే దళారులను ప్రజలెవరూ నమ్మవద్దని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి వేల్పుల విజేత, నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ జె.కాశయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ కమిషనర్ నవీన్, తహసీల్దారులు కోట రవి, కృష్ణ వేణి, సీఐ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే పాయం

మణుగూరు టౌన్: మాట్లాడుతున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు టౌన్, డిసెంబర్ 27: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకే ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చెప్పారు. ఈ సబలపై నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులతో బుధవారం స్థానిక హనుమాన్ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామసభలకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఇంటింటికీ దరఖాస్తులను పంపిణీ చేయాలన్నారు. వృద్ధులు, నిరక్షరాస్యులకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

కొత్తగూడెంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

దరఖాస్తులను విక్రయిస్తే కఠిన చర్యలు

చండ్రుగొండ, డిసెంబర్ 27: ప్రజాపాలన దరఖాస్తులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్ హెచ్చరించారు. ధరఖాస్తులు విక్రయించే మీ సేవా కేంద్రాలను సీజ్ చేస్తామన్నారు. ప్రజాపాలన గ్రామసభలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సన్నాహక/అవగాహన సమావేశం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులను ప్రభుత్వమే ఉచితంగా ఇంటింటికీ పంపిణీ చేస్తుందన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 8నుంచి సాయంత్రం 5గంటల వరకు గ్రామసభలు జరుగుతాయని చెప్పారు. పూర్తిచేసిన దరఖాస్తునకు ఫొటో, ఆధార్-రేషన్ కార్డుల జిరాక్స్‌లను జత చేయాలన్నారు. ఒక్కో ఇంటికి ఒక్క ధరఖాస్తు మాత్రమే ఇస్తారని చెప్పారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీవో రేవతి, తహసీల్దార్ సాజియా సుల్తానా, జడ్పీటీసీ సభ్యుడు కొణకండ్ల వెంకటరెడ్డి, ఎస్సై మాచినేని రవి పాల్గొన్నారు.

గ్రామసభలకు అధికారులందరూ హాజరుకావాలి

జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్‌రావు

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు

చుంచుపల్లి/ కొత్తగూడెం అర్బన్/ పాల్వంచ/ పాల్వంచ రూరల్/ జూలూరుపాడు/ కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు నిర్వహిస్తున్న 'ప్రజాపాలనఅభయహస్తం' గ్రామసభలకు అధికారులు, సిబ్బంది తప్పక హాజరుకావాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు సూచించారు. పల్లెల్లో నిర్వహించే గ్రామసభలకు, పట్టణాల్లో నిర్వహించే వార్డు సభలకు నియమిత సిబ్బంది హాజరై దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. గ్రామసభల నిర్వహణపై స్థానిక జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 31, జనవరి 1న సెలవు రోజులు మినహా ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామసభలు ఉంటాయని, ఇందు కోసం అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని, నియమిత సిబ్బంది తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి దరఖాస్తుఫారాలను అందజేయాలని సూచించారు. దరఖాస్తుదారులు ఏవైనా సందేహాలు వ్యక్తం చేస్తే వాటిని నివృత్తి చేయాలని సూచించారు. సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు, చుంచుపల్లి మండల ప్రత్యేక అధికారి సులోచన, ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

చండ్రుగొండ: మాట్లాడుతున్న కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రహమాన్

ఒక్కో వార్డులో రెండు రోజులు సభలు..

కొత్తగూడెం మున్సిపాలిటీలోని ఒక్కో వార్డులో రెండు రోజుల పాటు ప్రజాపాలన అభయహస్తం గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ జీ.రఘు తెలిపారు. వార్డు సభల నిర్వహణపై కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, రెవెన్యూ సిబ్బందికి బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో ఈ నెల 28, 29 తేదీల్లో 1, 5, 9, 12, 17, 21, 25, 29, 33 వార్డుల్లో, డిసెంబర్ 30, జనవరి 2 తేదీల్లో 2, 6, 10, 14, 18, 22, 26, 30, 34 వార్డుల్లో, జనవరి 3, 4 తేదీల్లో 3, 7, 11, 15, 19, 23, 27, 31, 35 వార్డుల్లో, జనవరి 5, 6 తేదీల్లో 4, 8, 12, 16, 20, 24, 28, 32, 36 వార్డుల్లో ప్రజాపాలన అభయహస్తం సభలు నిర్వహించనున్నట్లు వివరించారు. మున్సిపల్ మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, ఆర్ఐలు అలీం, సూర్యనారాయణ, ఏఈలు సాహితి, రాము తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ పట్టణంలో..

పాల్వంచ పట్టణంలో జరిగే వార్డు సభల షెడ్యూల్‌ను మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామి వివరించారు. 28, 29 తేదీల్లో 1, 5, 9, 13, 17, 21 వార్డుల్లో, డిసెంబర్ 30, జనవరి 2 తేదీల్లో 2, 6, 10, 14, 18, 22 వార్డుల్లో, జనవరి 3, 4 తేదీల్లో 3, 7, 11, 15, 19, 23 వార్డుల్లో, 5, 6 తేదీల్లో 4, 8, 12, 16, 20, 24 వార్డుల్లో సభలు నిర్వహించనున్నట్లు వివరించారు. మేనేజర్ ప్రసాద్, డీఈ మురళి పాల్గొన్నారు.

విద్యార్థులు పదికి '10' సాధించాలి

ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, డిసెంబర్ 27: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లోని పదోతరగతి విద్యార్థులంతా 10 జీపీఏ సాధించేలా అధికారులు, వార్డెన్లు, హెచ్ఎంలు శ్రద్ధ చూపాలని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. వారితో ఆయన బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. విద్యార్థుల హాజరు సంపూర్ణంగా ఉండేలా చూడాలన్నారు. సబ్జెక్ట్ టీచర్లు ప్రతి రోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలన్నారు. రోజూ స్లిప్ టెస్ట్, వారం వారం వీక్లీ టెస్ట్ తప్పనిసరిగా నిర్వహించాలని, హెచ్ఎంలు-వార్డెన్లు స్థానికంగా ఉండాలని ఆదేశించారు. ఈ-గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అధికారులు మణెమ్మ, రమణయ్య, నర్సింహారావు, అలివేలు మంగతాయారు, రమణమూర్తి పాల్గొన్నారు.

ఏకపాత్రాభినయం పోటీలు వాయిదా

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 27: జిల్లాలోని ఎన్‌జీసీ (ఏకో క్లబ్) విద్యార్థులకు ఈ నెల 30న జరగాల్సిన నాటక, ఏకపాత్రాభినయం పోటీలను జనవరి 4కు వాయిదా వేసినట్లు డీఈవో వెంకటేశ్వరచారి, ఎన్‌జీసీ కో ఆర్డినేటర్ చలపతిరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరుస సెలవుల దృష్ట్యా పోటీల తేదీని మార్చినట్లు చెప్పారు. 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్' అనే అంశంపై జనవరి 4న కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిలాలోని ప్రభుత్వ కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలలు, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన ఎన్‌జీసీ విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని వివరించారు. ప్రతి పాఠశాల నుంచి ఒక్కొక్క జట్టు (జట్టుకు ఐదుగురు) మాత్రమే పాల్గొనాలని సూచించారు. సమాచారం కోసం 9247296012 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రాపత్తు సేవలు నిలిపివేత

భద్రాచలం, డిసెంబర్ 27 : భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా బుధవారం పురుషోత్తపట్నంలోని దమ్మక్క మండపంలో రాపత్తు సేవ నిర్వహించాల్సి ఉండగా.. అనివార్య కారణాల వల్ల నిలిపివేసినట్లు తెలుస్తోంది. గతంలో పురుషోత్తపట్నంకు చెందిన రైతులు.. అర్చకులు, ఆలయ అధికారులపై దాడులు చేసి.. చంపుతామని బెదిరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మళ్లీ అక్కడికి వెళ్లడానికి అర్చకులు జంకుతున్నారు. రాష్ట్ర విభజన జరగక ముందు సీతారామచంద్రస్వామి భూములను పురుషోత్తపట్నం రైతులు కౌలుకు తీసుకొని దేవస్థానానికి శిస్తు చెల్లించేవారు. రాష్ట్ర విభజన తర్వాత రామాలయం తెలంగాణలో, దేవస్థానం భూములు ఆంధ్రాలోకి వెళ్లాయి. దీంతో అప్పటి నుంచి రైతులు దేవస్థానానికి శిస్తు చెల్లించకుండానే పంటలు సాగు చేసుకుంటున్నారు. అంతేకాక దేవస్థానం భూముల్లో ఇళ్లు నిర్మించడంతోపాటు ప్లాంటేషన్ వేసుకుంటూ సాగు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కట్టడాలను నిలిపివేసేందుకు దేవస్థానం అధికారులు, అర్చకులు అక్కడకు వెళ్లగా.. వారిపై దాడులకు తెగబడుతున్నారు. గతంలో కూడా అర్చకులు, దేవస్థానం ఈవో రవీందర్ రాజు, ఏఈవో భవాని రామకృష్ణపై దాడులు చేశారు. దీంతో అర్చకులు బుధవారం ఈవోకు ఫిర్యాదు చేయడంతో పాటు రాపత్తు సేవలను నిలిపివేశారు.

జ్ఞాన సరస్వతీదేవి విగ్రహాల ఏర్పాటు

దమ్మపేట రూరల్, డిసెంబర్ 27: మండలంలోని పట్వారిగూడెం, జగ్గారం ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం జ్ఞాన సరస్వతీదేవి విగ్రహాలను పట్వారిగూడెం వాసవీ క్లబ్ ఏర్పాటు చేసింది. క్లబ్ గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు, బాధ్యులు దారా మల్లికార్జునరావు, దారా నరసింహారావు, డాక్టర్ పెండ్యాల రాజ్యలక్ష్మి, జంగాల రాము, శీమకుర్తి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నెహ్రూ కప్ సెమీస్‌కు దేవస్థానం, పోలీస్ జట్లు

భద్రాచలం, డిసెంబర్ 27: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న నెహ్రూ కప్ (తాళ్లూరి భారతీదేవి స్మారక) రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో బుధవారం భద్రాచలం దేవస్థానం, పోలీస్ జట్లు సెమీస్‌కు చేరాయి. నిర్వాహకులు బాలయోగి, కుంచాల రాజారాం, సలీం, ఎస్కే అజీమ్, మడిపల్లి నాగరాజు, కుంచాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

మాధారం పాఠశాలను సందర్శించిన సీఎంవో

ములకలపల్లి, డిసెంబర్ 27: మండలంలోని మాధారం యూపీఎస్‌ను సమ్మిళిత విద్య కోఆర్డినేటర్(సీఎంవో) సైదులు బుధవారం సందర్శించారు. ఉన్నతి(ఎఫ్ఎల్ఎన్) అమలుపై ఆరా తీశారు. విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల హాజరు శాతం పెంచాలని ఉపాధ్యాయులతో చెప్పారు.

తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 27: ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 2024 జనవరి 5, 6, 7 తేదీల్లో ఏపీలోని రాజమండ్రిలో జరిగే అంతర్జాతీయ తెలుగు రెండో మహాసభల పోస్టర్‌ను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగు మహాసభల నిర్వాహకులు, కవులు, కళాకారులకు డీఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, దర్శకుడు కొత్తపల్లి శేషు హాజరయ్యారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ సాహితీ ప్రక్రియలపై సదస్సులు, కవిసమ్మేళనాలు, కథా పఠనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాలు ఉంటాయని నిర్వహణ కమిటీ బాధ్యులు వివరించారు. సుమారు 70 దేశాల నుంచి ప్రతినిధులు, లక్షలాది మంది సాహితీ ప్రియులు పాల్గొననున్నట్లు వివరించారు.

దేవాలయాల్లో ప్రముఖుల పూజలు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 27: స్థానిక బాలాజీ వేంకటేశ్వరస్వామి, భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని పురోహితులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు.

యువకుడి ఆత్మహత్య

అశ్వారావుపేట, డిసెంబర్ 27: పట్టణంలోని పేరాయిగూడేనికి చెందిన దినసరి కూలీ రావూరి వంశీ(24), రోజులాగానే బుధవారం ఉదయం పని కోసమని వెళ్లి, ప్రయివేట్ ఫ్యాక్టరీ వెనుక తోటలో మామిడి చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు. మృతదేహాన్ని పశువుల కాపరులు గమనించి గ్రామస్తులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి ఎస్సై శివరామకృష్ణ తరలించారు. వంశీ ఆత్మహత్యపై ఫిర్యాదు అందలేదని, వివరాలు సేకరిస్తున్నామని ఎస్సై చెప్పారు.

'అయోధ్య' అక్షింతలతో శోభాయాత్ర

అశ్వారావుపేట, డిసెంబర్ 27: అయోధ్య రామ మందిరం తీర్థ క్షేత్ర ట్రస్ట్ అందించిన స్వామి వారి అక్షింతలతో శోభాయాత్రను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, ధర్మ జాగరణ, విశ్వ హిందూ పరిషత్ బాధ్యులు, భక్తులు బుధవారం దమ్మపేటలో నిర్వహించారు. భక్తులకు అందించేందుకుగాను ఈ అక్షింతలను స్థానిక వేణు గోపాల స్వామి ఆలయంలో భద్రపరిచినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **తోట సంధ్యా** W/o : **తోట జనార్దన్, వయస్సు** : 37 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 1-7-126, కాకతీయనగర్, ఇల్లందు గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

భద్రాద్రి కొత్తగూడెం రిజిస్ట్రేషన్ జిల్లా, ఇల్లందు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, కాకతీయనగర్, ఇల్లందు గ్రామం మరియు మండలం, రెవిన్యూ సర్వే నెం. 609, స్థల విస్తీర్ణము : 66.6 చ॥గ॥ = **డాక్యుమెంట్ నెం. 252/2023** గల విక్రయాస్తికి సరిహద్దులు : **ఉత్తరం** : రోడ్డు, **దక్షిణము** : రోడ్డు, **తూర్పు**: రోడ్డు, **పడమర** : RK Sound Systems.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

పేరు మార్పు

భద్రాది కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం, రామచంద్రాపురం కాలనీ పంచాయతీకి చెందిన **కుమ్మరికుంట్ల వీరభద్రం**, వయస్సు : 48, తండ్రి :కుమ్మరికుంట్ల ముత్తయ్య అను నేను నా యొక్క పేరును **కుమ్మరికుంట్ల భద్రయ్య** గా మార్చుకొనుచున్నాను. ది.14 డిసెంబర్ 2023న నోటరీ లాయర్ నర్మద భద్రాచలం గారి వద్ద పేరు మార్పు కొరకు నోటరీ చేయించడం జరిగినది. పేరు మార్పుపై ఏలాంటి ఫిర్యాదులు అందిన దానికి నేనే బాధ్యత వహిస్తానని తెలియజేయుచున్నాను.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'అభ్యర్థులు' ఖర్చుల వివరాలను అందజేయాలి

జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న నోడల్ అధికారి వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 27 (నమస్తే తెలంగాణ): శాసనసభ ఎన్నికల్లో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు వారి ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రికార్డులను, వివరాలను ఈ నెల 29న జిల్లా ఎన్నికల అధికారి, వ్యయ పరిశీలకుడు నిర్వహించే అకౌంట్స్ రీ కన్సులేషన్ మీటింగ్‌లో అందజేయాలని జిల్లా సహకార అధికారి, ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. ఎన్నికల వ్యయ నివేదికల సమర్పణపై ఐడీవోసీలోని సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన ఎన్నికల అకౌంట్స్ రీ కన్సులేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సహాయ వ్యయ పరిశీలకులు వేల్పుల శ్రీనివాస్, దాసరి మహేశ్‌కుమార్, సీహెచ్ కోటయ్య, అంచ నాగరాజు, శంకరాచారి, పోటీ చేసిన అభ్యర్థులు పొడియం బాలరాజు, కారం పుల్లయ్య, ఏజెంట్లు పాల్గొన్నారు.

నేడు సందల్ హజ్రత్ బాబా గంధ మహోత్సవం

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 27: సందల్ ముబారక్ హజ్రత్ పైజుల్లా బాబా గంధ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు బుధవారం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవం కోసం మున్సిపాలిటీ పరిధిలోని పాత డిపో మసీదును తీర్చిదిద్దారు. సఫాయిబస్తీలో గురువారం సాయంత్రం 6:30కు బాబా గంధ మహోత్సవం జరుగుతుంది. వేడుకల ఏర్పాట్లను నిర్వహణ కమిటీ బాధ్యులు మహ్మద్ బాసిత్‌కాన్ పర్యవేక్షించారు.

వీధి వ్యాపారులకు రక్షణ గొడుగుల పంపిణీ

పాల్వంచ, డిసెంబర్ 27: పట్టణంలోని వీధి వ్యాపారులకు లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ ప్రతినిధులు బుధవారం రక్షణ గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చేపూరి బ్రహ్మాచారి, ఆరుద్ర సత్యనారాయణ, మాడిశెట్టి రాజ మనోహర్, కాట నవీన్, పుట్టా నాగేశ్వరరావు, పోట్రు సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగం నుంచి సోషల్, సెక్యులర్ పదాలను తొలగించొద్దు'

పాల్వంచ, డిసెంబర్ 27: భారత రాజ్యాంగం నుంచి సోషల్, సెక్యులర్ పదాల తొలగింపు ప్రయత్నాలను నిలుపుదల చేయాలని అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పాత పాల్వంచలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సంఘం నాయకులు రాసూరి చంద్రశేఖర్, కాల్వ భాస్కర్‌రావు, కాల్వ ప్రకాశరావు, రామస్వామి, కాశిమళ్ల ఆనందరావు పాల్గొన్నారు.

'ప్చ్.. ఓటును పట్టించుకోవడం లేదు'

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

అశ్వారావుపేట, డిసెంబర్ 27: ''రాజకీయ పార్టీలుగానీ, ప్రజలుగానీ ఎన్నికలప్పుడు మినహా మిగతా రోజుల్లో తమ ఓటును పట్టించుకోవడం లేదు'' అని, అదనపు కలెక్టర్/రిటర్నింగ్ ఆఫీసర్ పి.రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల తుది జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం తహసీల్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలకు తుది జాబితా రూపకల్పనలో అన్ని రాజకీయ పార్టీల భాగస్వామ్యం ఉండాలన్నారు. వచ్చే జనవ